

పంచాయతీల్లో నగదు కార్యకలాపాలు బంద్

ఏలూరు: జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో నగదు కార్యకలాపాలను బంద్ చేసినట్లు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ ఒకటో నుంచి గ్రామ పంచాయతీ పరిధిలో నగదు రహిత కార్యకలాపాలు జరుగుతాయని, పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే ఈ విషయంలో ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. ఒకవేళ క్యూఆర్ కోడ్ పనిచేయకపోయినా, పాయింట్ ఆఫ్ సేల్ పరికరం లేకపోయినా పంచాయతీ ఆర్థిక లావాదేవీలను తర్వాత నిర్వహించాలే తప్ప నగదు లావాదేవీలు జరుపకూడదన్నారు. ఈ ఆదేశాలు ఉల్లంఘించినా, నగదు లావాదేవీలు జరిపిన విషయం తన దృష్టికి వస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆదేశాలు కమిషనర్ పంచాయతీ రాజ్ శాఖ జారీ చేసిందన్నారు. డివిజనల్ పంచాయతీ అధికారులు, విస్తరణ అధికారులు తమ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీల్లో నగదు లావాదేవీలు జరగకుండా బిల్ కలెక్టర్లకు, పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందించాలని డిపిఒ ఆదేశించారు.



జిల్లాలో రోడ్డుపై ధాన్యం ఆరబెడుతున్న రైతులు

ఖరీఫ్
పంటపై రైతుల్లో ఆందోళన
కళ్లాల్లో ధాన్యం ఆరబెట్టే పనిలో రైతులు
రెండు జిల్లాల్లో సగం మాసూళ్లూ పూర్తికాని పరిస్థితి
ఏదైనా తేడా వస్తే తీవ్రంగా నష్టపోనున్న అన్నదాత

అన్నదాత గుండెల్లో తుపాను

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

అన్నదాత గుండెల్లో తుపాను రేగుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారనున్నట్లు వాతావరణశాఖ హెచ్చరికలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఖరీఫ్ పంట గట్టెక్కుతుందా అనే బెంగ కర్షకులను వెంటాడుతోంది. రెండు జిల్లాల్లోనూ ఇంకా సగానికిపైగా ఖరీఫ్ మాసూళ్లు పూర్తి కాకపోవడంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల వ్యాప్తంగా ఖరీఫ్‌లో దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. గడిచిన పది రోజులుగా ఖరీఫ్ మాసూళ్లు కొనసాగుతున్నాయి. తాడేపల్లిగూడెం, పెంటపాడు, ఉంగుటూరు వంటి మండలాల్లో అత్యధికంగా మాసూళ్లు పూర్తయినప్పటికీ మిగిలిన మండలాల్లో సగం మాసూళ్లు కూడా పూర్తికాని పరిస్థితి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారనుందని, రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపనుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. డిసెంబర్ నాలుగు నుంచి ఆరో తేదీ వరకూ వర్షాలు కురవనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. మబ్బులు, చినుకులతో వాతావరణం భయ పెడుతోంది. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో రైతులకు ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. యంత్రాల ద్వారా కోతలు కోస్తుండటంతో ధాన్యం ఆరబెట్టాల్సిన పరిస్థితి ఉంది. వాతా వరణం సరిగా లేకపోవడంతో ధాన్యం ఆరడానికి కనీసం ఐదు రోజులకుపైగా పడుతోంది. మబ్బులుగా ఉండటంతో ధాన్యం తొందరగా ఆరడం లేదు. ఒకపక్క తుపాను హెచ్చరికలు, మరోపక్క కళ్లాల్లో ధాన్యం చూసి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు కురిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఎకరాకు రూ.30 వేలకుపైగా రైతులు పెట్టుబడి పెట్టారు. కౌలురైతులు సాగు చేసిన రైతులు కనీసంగా రూ.లక్ష వరకూ పెట్టుబడి పెట్టిన పరిస్థితి ఉంది. జిల్లాలో మూడొంతులు మంది కౌలురైతులే వరిసాగులో ఉన్నారు. వీరికి బ్యాంకులు ఎటువంటి రుణాలూ ఇవ్వలేదు. దీంతో ప్రయివేటు వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీలకు అప్పు తెచ్చి పెట్టుబడులు పెట్టారు. పంట సక్రమంగా చేతికొస్తే రబీ పెట్టుబడులకు ఇబ్బంది ఉండదని ఎన్నో ఆశలు పెట్టు కున్నారు. పంట చేతికొచ్చే సమయంలో వెంటాడుతున్న ప్రకృతి వైప రీత్యాలతో రైతులు నలిగిపోతున్నారు. తుపాను హెచ్చరికలతో పంట చేతికొస్తుందో, లేదోనని భయం అన్నదాతకు నిద్ర లేకుండా చేస్తోంది. ఏదైనా తేడా వస్తే కోలుకోలేని విధంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటేనే అన్నదాతకు న్యాయం

రెండు జిల్లాల్లోనూ ఒకటి, రెండు మండలాల్లో తప్ప మాసూళ్లు చేసిన ధాన్యం అంతా కళ్లాల్లోనే ఉంది. ఎక్కడ చూసినా ధాన్యం ఆరబెట్టే దృశ్యాలే కన్పిస్తున్నాయి. ఇప్పటి వరకూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం సైతం నామమాత్రంగానే ఉంది. వాతావరణం మబ్బుగా ఉండటంతో ధాన్యం సరిగా ఆరడం లేదు. ఆరబెట్టిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. తేమశాతంలో మిల్లర్ల నుంచి వచ్చే ఇబ్బందులను పరిష్కరించాలి. అప్పుడే రైతులకు న్యాయం జరిగే పరిస్థితి ఉంటుంది. ధాన్యం కొనుగోలులో శ్రద్ధ తీసుకుంటేనే రైతులను విపత్తు నుంచి బయటపడే అవకాశం ఉంటుంది. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

కొల్లేరు ప్రజల జీవనోపాధికి ఎకో సెన్సిటివ్ జోన్ ముప్పు

వివిధ పార్టీల, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

మూడో కాంటూరుకు కుదించి, కొల్లేరును పరిరక్షించాలని డిమాండ్

ప్రజాశక్తి -ఏలూరు అర్బన్

కొల్లేరు పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటూనే మూడో కాంటూరుకు కుదిస్తామని ప్రభుత్వాలు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వివిధ పార్టీల, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక పవర్‌పేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో కొల్లేరు ఎకో సెన్సిటివ్ జోన్‌పై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కొల్లేరు ప్రజల సమస్యలపై సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.లింగరాజు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రౌండ్ టేబుల్ సమావేశానికి వచ్చిన వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కొల్లేరు పెద్దలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కొల్లేరు ఎకో సెన్సిటివ్‌జోన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఐదో కాంటూరును దాటి పది కిలోమీటర్ల వరకూ పర్యావరణం పేరుతో 26 నిబంధనలు పెట్టి వేలాదిమంది ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని, దీని వల్ల ఆ ప్రాంతంలో ఉన్న దళితులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, మత్స్యకారులు, ఇతర వృత్తిదారులు, పేదలకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2006లో అప్పటి ప్రభుత్వాలు కొల్లేరు ఆపరేషన్ పేరుతో జిరాయితీ, సొసైటీ చెరువులను నాడు ధ్వంసం చేసి కొల్లేరు ప్రజల్ని అనాథలను చేస్తే నేడు మళ్లీ కొల్లే లరు ఎకో సెన్సిటివ్ పేరుతో ఐదో కాంటూరుపైన ఉన్న 89 గ్రామాల ప్రజలను కొంప'కొల్లేరు' చేసేలా నిర్ణయాలు చేస్తున్నారన్నారు. మూడో కాంటూరుకు కొల్లేరును కుదించాలని, కాలుష్య నివారణకు ప్రతిపాదిత రెగ్యులేటర్లు నిర్మించాలని, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటూనే కొల్లేరు ప్రజల ఉపాధిని కాపాడాలని, 22 వేల ఎకరాల ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని, కొల్లేరు ప్రాంత ప్రజలకు అదనంగా ఉపాధిహామీ పనులు కల్పించాలని రవి డిమాండ్ చేశారు. జనసేన దెందులూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంటసాల వెంకటలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం ఫలితంగా ఇప్పటికే కొల్లేరు ప్రాంతంలో పేదలు, దళితులు ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం వలసలు పోతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కంటే పక్షులకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం దుర్మార్గమని, కొల్లేరువాసిగా బాధపడుతున్నానని తెలిపారు.

కొల్లేరు కాలుష్యాన్ని నివారణకు గతంలో చేసిన నిర్ణయాలు అమలు కాలేదని, కేటాయించిన నిధులు ఏమయ్యాయో తెలియదన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజానాల రామ్మోహన్‌రావు మాట్లాడుతూ కొల్లేరు ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో తుతూమంత్రంగా అక్కడక్కడ కొద్దిమందితో సభలు జరిపి ఇదే ప్రజాభిప్రాయం అంటూ తప్పుడు రిపోర్టులు కేంద్రానికి పంపడం తగదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజా నిర్ణయాలకు తలొగ్గాలని కోరారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బి.వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వాలకు ఎన్నికల ముందు గెలవడం కోసం వాగ్దానాలు చేసి గెలిచాక వాటిని గాలికొదిలేయడం పరిపాటిగా మారిందని ఎద్దేవా చేశారు. పర్యావరణానికి తాము వ్యతిరేకం కాదని, అదే క్రమంలో కొల్లేరు ప్రజల ఉపాధి, రక్షణ కూడా ముఖ్యమేనన్నారు. ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో కొల్లేరు ప్రజల సమస్యలపై జరిగే పోరాటాలకు తమ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు నేతల రమేష్, నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర నాయకులు టి.చందు మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వెళ్లే రాజకీయ పార్టీలకు, నాయకులకు కొల్లేరు ప్రజల సమస్యలపై ముందుకు రావడానికి సమయం దొరకదా అని ప్రశ్నించారు. కొల్లేరు ప్రజల సమస్యలపై మాట్లాడే సిపిఎం వంటి కమ్యూనిస్టు పార్టీలుండటం మంచిదని, వారి పోరాటాలకు మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్, గిరిజన సంఘం జిల్లా నాయకులు టి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు కె.శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.రామకృష్ణ, చేతివృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు పి.ఆదిశేషు, ఎం.నాగమణి, వి.సాయిబాబు, బి.జగన్నాధరావు మాట్లాడారు.



డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలిస్తున్న నాగలక్ష్మి

డ్వాక్రా మహిళల ఉత్పత్తులను ప్రోత్సహించాలి


ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు తయారు చేసిన సుమారు 35 రకాల ఉత్పత్తులతో అర్బన్ మార్కెట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమిషనర్ పి.భవానీప్రసాద్, చైర్‌పర్సన్ నాగలక్ష్మి, వైస్‌ఛైర్మన్ ముప్పిడి అంజి, కంచర్ల వాసవీరత్నం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సిహెచ్.అచుత్యరామయ్య, కౌన్సిలర్లు, మెప్మా టిఎంసి నాగమణి, టిఎల్ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఈనెల ఒకటో తేదీ శుక్రవారం ఏలూరు ఇండోర్ స్టేడియం నుంచి నిర్వహించే మెగా ర్యాలీని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రారంభిస్తారని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ ఉదయం తొమ్మిది గంటలకు ఇండోర్ స్టేడియం నుంచి ప్రారంభమై జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, ఫైర్ స్టేషన్ సెంటర్, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ మీదుగా ఇండోర్ స్టేడియానికి చేరుకుంటుందన్నారు.



కొండ దొరలతో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ సిఇఒ

కొండ దొరల జీవన స్థితిగతులు పరిశీలన

కలిదిండి: మండలంలోని కోరుకొల్లుకు వలస వచ్చిన షెడ్యూల్డ్ ట్రైబ్ (కొండ దొర)ల సామాజిక స్థితిగతులను జిల్లా పరిషత్ సిఇఒ కెఎస్ఎస్.సుబ్బారావు పరిశీలించారు. కొన్నేళ్ల క్రితం వలస వచ్చిన షెడ్యూల్డ్ ట్రైబ్‌లకు ఇళ్ల స్థలాలు, కుల ధృవీకరణ పత్రాలు అందించాలని వారు కోరడంతో సానుకూలంగా స్పందించిన సిఇఒ ఈ విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారని ఎంపిపి చందన ఉమామహేశ్వరరావు తెలిపారు. ఎంపిడిఒ దినతేజ్, ఇఒపిఆర్‌డి రాజారావు, విఆర్ఒ రాజబాబు, పంచాయతీ ఇఒ ఉదయ్‌కుమార్, సొసైటీ అధ్యక్షులు అంకెం నరసయ్య పాల్గొన్నారు.

ఆక్రమిత అసైన్డ్‌ను స్వాధీనం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాట్రాయి

సువిశాల వ్యవసాయ క్షేత్రం కలిగిన ఏలూరు జిల్లాలో వ్యవసాయరంగానికి సహకారం అందిస్తామన్న సిఎం జగన్ తన హామీని నెరవేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సంఘం మండల నాయకులు ఎం.హోలిమేరి, కె.ఆనంద్ గురువారం ప్రజాశక్తితో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదలకు సైన్డ్ భూముల పంపిణీ మంచిదేనన్నారు. ఇప్పటికే భూస్వాముల చేతుల్లో ఉన్న భూములను మాత్రం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం లేదన్నారు. తక్షణం వారి ఆదీనంలో ఉన్న వేలాది ఎకరాలను స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ భూములను మండల రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో భూస్వాములు సాగు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో ఎన్నో దశాబ్దాలుగా పరిష్కారం కానీ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంఎల్‌ఎ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ మండలంలో వేలాది ఎకరాల భూములను భూస్వాములకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఫలితంగా దళితులకు, నిరుపేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. మండల రెవెన్యూ శాఖ అధికారులు వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం అసలైన అసైన్డ్‌దారులను గుర్తించి వారికి భూమి పంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరోసారి ఉద్యమానికి ప్రజలందరినీ ఐక్యం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వైసిపి హయాంలో బిసిలకు అన్యాయం : ముద్దరబోయిన

ప్రజాశక్తి - ముసునూరు



భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నాయకులు

రాష్ట్రంలో బిసిలకు సిఎం జగన్ తీవ్రఅన్యాయం చేశారని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్‌ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు విమర్శించారు. మండలకేంద్రం ముసునూరులోని బిసి కాలనీలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగిస్తోందన్నారు. వైసిపికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సైకో ప్రభుత్వం వల్ల రాష్ట్రవ్యాప్తంగా బిసిలపై, బిసి నాయకులపై దౌర్జన్యాలు, అక్రమాలు జరుగుతున్నాయని, ఈ ప్రభుత్వం బిసిలకు చేసింది ఏమీలేదన్నారు. గత టిడిపి పాలనలో నాటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు రిజర్వేషన్లు 24 శాతానికి, ఆ తరువాత చంద్రబాబు 34 శాతానికి పెంచిన ఘనత ఉందన్నారు. అదనంగా బిసి సబ్‌ప్లాన్ ద్వారా రూ.36475 కోట్లు ఖర్చుపెట్టి రూ.4.20 లక్షల మందికి బిసి కార్పొరేషన్ ద్వారా ఆదరణ పరికరాలు అందించారని తెలిపారు. గతంలో 1127 కమ్యూనిటీ భవనాలను బిసిలకు కేటాయించిన ఘనత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు, సర్పంచి కొండేటి విజయలక్ష్మి బాబి, టిడిపి గ్రామ అధ్యక్షులు పాకనాటి ఆంజనేయులు, మేదరమెట్ల సురేంద్ర, రెడ్డి కృష్ణ, గారపాటి నరసింహారావు, కందుల పిచ్చియ్య పాల్గొన్నారు.

'గడపగడపకూ మన ప్రభుత్వం' అర్జీలు సత్వరం పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఏలూరు టౌన్




మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఆళ్ల నాని, హాజరైన అధికారులు



గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని ఏలూరు ఎంఎల్‌ఎ, వైసిపి జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో 21, 22 డివిజన్లలో ఇటీవల నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై అధికారులతో గురువారం సమీక్షించారు. అర్హత ఉండి ఏదైనా కారణాల చేత పథకాలు అందని వారికి సంబంధిత సమస్యలు సరిచేసి అందేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రూ.50 లక్షల విలువైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ సమీక్షలో డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్‌బాబు, గుడిదేసి శ్రీనివాసరావు, అన్నపనేని రవికుమార్, కమిషనర్ వెంకటకృష్ణ, తహసీల్దార్ సోమశేఖరరావు, పలువురు కార్పొరేటర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌పై కౌన్సిలర్ ఆగ్రహం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్

పబ్లిక్ సర్వెంటా? లేక మున్సిపల్ చైర్‌పర్సన్ సర్వెంటా? ఎలా పనిచేస్తున్నారో సమాధానం చెప్పాలని మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్‌ను స్థానిక 19వ వార్డు కౌన్సిలర్ ఇందిరా ప్రియదర్శిని నిలదీశారు. గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు ప్రజాసమస్యలపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరా ప్రియదర్శిని తనవార్డులో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలపై తనకు సమాచారం ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. 19వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ కాలుష్యంపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. ప్రజలు చనిపోయే వరకూ చూస్తూ ఉంటారా అని ప్రశ్నించారు. అలాగే హై స్కూల్ సెంటర్ వద్ద తొలగించిన సావిత్రిబాయి పూలే విగ్రహం తిరిగి ఏర్పాటు చేయాలని చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ ఏ విషయమైనా కేవలం చైర్‌పర్సన్ ఆదేశాలు మాత్రమే పాటిస్తామని బదులిచ్చారు. సమస్యలు ఏమైనా ఉంటే కౌన్సిలర్లు, చైర్‌పర్సన్‌తో మాత్రమే చర్చించాలన్నారు. ఆనంతరం నాలుగో వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ మాట్లాడుతూ తన వార్డు సమస్యలపై మున్సిపల్ అధికారులకు పదే పదే చెబుతున్నా పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు. అధికారులు అధికారపార్టీకి చెందిన నాయకులు చెప్పగానే వచ్చి పనులు పూర్తిచేస్తున్నారన్నారు. కౌన్సిలర్‌గా తన చేతగాని తనమా అంటూ ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో అత్యవసర సమస్యలకు ప్రాధాన్యతిస్తూ పనులు చేస్తున్నామని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ సమావేశంలో ప్రవేశపెట్టిన ఎజెండాపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా సిఎం పర్యటనా ఏర్పాట్లు

బైపాస్ రోడ్‌లో సభా వేదిక

లూథరన్ హైస్కూల్ ప్రాంగణంలో హెలీప్యాడ్ ఏర్పాటు

సమీక్షించిన గ్రంధి, కలెక్టర్, ఎస్‌పి, సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్

ప్రజాశక్తి - భీమవరం

భీమవరంలో డిసెంబర్ 8న సిఎం జగన్ పర్యటనా ఏర్పాట్లను కలెక్టర్ ప్రశాంతి, ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎంఎల్‌సి తలశిల రఘురాం, జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్ గురువారం సంయుక్తంగా పరిశీలించారు. హెలీప్యాడ్ ఏర్పాటుకు తొలుత విష్ణు కళాశాల సమీపంలోని మారుతి షోరూమ్ వద్ద లేఅవుట్‌ను పరిశీలించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా హెలీప్యాడ్‌ను లూథరన్ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సభా వేదికను బైపాస్ రోడ్డులోని గ్రంధి వెంకటేశ్వరరావు జూనియర్ కళాశాల వెనుక లేఅవుట్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధికారులతో వారు సిఎం పర్యటనా ఏర్పాట్లను సమీక్షించారు. హెలీప్యాడ్ నిర్మాణం, పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు ఆర్అండ్‌బి అధికారులు చేపట్టాలన్నారు. అలాగే హెలీప్యాడ్, సభా వేదిక వద్ద అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రశాంతి, ఎస్‌పి రవిప్రకాష్ సంయుక్తంగా ముఖ్యమంత్రి పర్యటన రూట్‌లో ట్రయల్ రన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, డిఆర్ఒ బి.శివన్నారాయణరెడ్డి, ఆర్‌డిఒ కె.శ్రీనివాసులురాజు, జిల్లా వార్డు, సచివాలయాల అధికారి కెసిహెచ్.అప్పారావు, ఆర్అండ్‌బి జిల్లా అధికారి బి.లోకేశ్వరరావు, కమిషనర్ ఎం.శ్యామల, జిల్లా అగ్నిమాపకదళ అధికారి బి.శ్రీనివాసరావు, జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి టి.ఉమామహేశ్వరరావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిఎఫ్ఒ డి.ఎ.కిరణ్, విద్యుత్ శాఖ ఇఇ ఫీర్ అహ్మద్‌ఖాన్, ఎపీడీ వి.విజయలక్ష్మి, డిఎస్‌పి బి.శ్రీనాథ్, భీమవరం తహాశీల్దార్ వై.రవికుమార్ పాల్గొన్నారు.

సిఎం సభ విజయవంతానికి విస్తృత ఏర్పాట్లు

భీమవరం రూరల్: పట్టణంలో డిసెంబర్ 8న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయడానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎంఎల్‌సి తలశిల రఘురాం గురువారం స్థానిక ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయంలో గ్రంధిని కలిసి సిఎం పర్యటనా ఏర్పాట్లపై చర్చించారు.

నాటుసారా, మద్యం అక్రమ రవాణాపై నిఘా : ఎస్‌పి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

జిల్లాలో మద్యం అక్రమ రవాణా, నాటుసారా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి ఆదేశించారు. నూజివీడు, పోలవరం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐలతో నేర సమీక్ష సమావేశం ఏలూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ గత నెలలో నూజివీడు, పోలవరం సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్లలో నమోదు చేసిన కేసుల వివరాల గురించి, ఆ కేసుల్లో దర్యాప్తు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తును త్వరితగతిన పూర్తిచేసేందుకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. నూజివీడు, పోలవరం సబ్ డివిజన్లలోని పోలీస్ స్టేషన్లలో రాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి దగ్గరలో ఉన్న నేపథ్యంలో మద్యం అక్రమ రవాణా జరగకుండా నాటుసారా తయారీని అడ్డుకునేందుకు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు రోడ్డు స్థితిగతులను తెలుసుకుని బ్లాక్ స్పాట్లను ముందుగా గుర్తించి తగిన రక్షణ ఏర్పాట్లను వేగ నియంత్రణకు ఇసుకతో నిండిన డ్రమ్ములను రహదారులపై ఏర్పాటు చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా అవగాహన సదస్సులను తరచూ నిర్వహించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల గురించి విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించే కార్యక్రమాలను విద్యాసంస్థల్లో ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యాసంస్థల్లో తరచుగా అవగాహన సదస్సులను గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సోషల్ మీడియా ద్వారా జరిగే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మిస్సింగ్ కేసులు, 174 సిఆర్‌పిసి కేసుల్లో త్వరితగతిన సమాచారాన్ని సేకరించి కేసులను దర్యాప్తు చేయాలని, పురోగతికి చుట్టుపక్కల ఉన్న పోలీస్ స్టేషన్లలో సమాచారాన్ని సేకరించి ఛేదించాలని సూచించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై గట్టి నిఘా ఉంచి, వారి జీవన విధానం గురించి ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. పేకాట, కోడి పందేలు నిర్వహించే వారిపై ముందుగా తగిన చర్యలు తీసుకుని, వారిపై బైండోవర్ కేసులను నమోదు చేయాలని ఎస్‌పి ఆదేశించారు.



పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న ఎస్‌పి

అబ్దుల్‌కలాం ఎక్స్‌లెన్స్ అవార్డుకు అల్లు శ్రీను

ప్రజాశక్తి - ఉంగుటూరు

మండలంలోని ఉప్పాకపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అల్లు శ్రీను ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ, బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయనతో పాటు వివిధ రంగాలకు చెందిన వారు ఎంపికయ్యారు. విజయవాడలో ఈ నెల మూడో తేదీ ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు అవార్డుల ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అల్లు శ్రీను ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, స్పందన ఈద అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం అబ్దుల్‌కలాం ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికవ్వడంతో పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.


అల్లు శ్రీను


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ బాలరాజు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలోని బుట్టాయగూడెం రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ అవకాశాన్ని అన్ని రైతు భరోసా కేంద్ర పరిధిలోని రైతులు వినియోగించుకోవాలని కోరారు.

'టిడిపితోనే బిసిలకు రక్షణ చట్టం'

ప్రజాశక్తి - చింతలపూడి

బిసిలందరూ కలిసికట్టుగా పని చేసి టిడిపిని అఖండ మెజార్టీతో గెలిపించాలని, బిసిలకు రక్షణ చట్టం తెలుగుదేశంతోనే సాధ్యమని నాయీబ్రహ్మణ సాధికార కమిటీ జిల్లా అధ్యక్షుడు కొప్పెర్ల నాగరాజు అన్నారు. మండలంలోని ప్రగడవరంలో నాయీ బ్రాహ్మణ రాష్ట్ర సాధికార కమిటీ అధ్యక్షులు వైద్యం శాంతారామ్ ఆదేశాల మేరకు బిసిల భరోసా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల ఎదుగుదలకు చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు : మండలంలోని డి3- ఏలూరు సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 కెవి శాంతి నగర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11కెవి శాంతిన గర్ ఫీడర్‌కు చెట్ల నరికి వేత, లైన్లకు మరమ్మతులు చేయనున్నట్లు ఏలూరు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజి నీర్ పిబి.నటరాజన్ తెలిపారు. శుక్ర వారం ఉదయం తొమ్మిది గంటల నుంచి ఒంటి గంట వరకు శాంతినగర్ ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపా రు.

కొయ్యలగూడెం : మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎఇ కె.మోహన్‌రావు తెలిపారు. బయ్యన్నగూడెం 33 కెవి ఫీడర్ పరిధి ప్రాంతాల్లో వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

నేరాలు - ఘోరాలు

147 సెల్‌ఫోన్లు స్వాధీనం

ఏలూరు స్పోర్ట్స్ : జిల్లాలో అక్టోబర్ నెలలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నామని ఫిర్యాదుచేసినవారి సెల్‌ఫోన్లను రికవరీ చేసి అందించామని ఎస్‌పి మేరీప్రశాంతి చెప్పారు. మొత్తం 147 సెల్‌ఫోన్లను రికవరీ చేసి పోగొట్టుకున్నవారికి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం అందించారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నవారు 9550351100 ఫిర్యాదు చేయాలని చెప్పారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ఆగిరిపల్లి : కోళ్ల ఎరువు లోడు లారీ ఢీకొని ద్విచక్రవాహనదారుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని ఈదులగూడెంలోని పెట్రోల్ బంక్ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఎన్.చంటిబాబు తెలిపిన వివరాల ప్రకారం... ఆగిరిపల్లికి చెందిన మెరుగుమాల శ్రీనివాసరావు (51) నూజివీడు మండలంలోని గొల్లనపల్లి పిహెచ్‌సిలో ఎంఎన్ఒగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం తన బైక్‌పై పిహెచ్‌సికి బయలుదేరాడు. ఈదులగూడెం పెట్రోల్‌బంక్ సమీపంలోకి వచ్చేసరికి వట్టిగుడిపాడు వైపు నుంచి ఎదురుగా వచ్చిన కోళ్ల ఎరువు లారీ ఆయనను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు తలకు బలమైన గాయం కావడంతో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

రాములమ్మ చెలకలో చోరీ

జంగారెడ్డిగూడెం : స్థానిక రాములమ్మ చెలకలోని ఎండి.సత్తార్ ఇంట్లో చోరీ జరిగింది. ఈ చోరీలో బంగారు, వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయి. ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పట్టణానికి చెందిన ఎండి.సత్తార్ గత నెల 26వ తేదీన బంధువుల ఇంట్లో పెళ్లికి ఒంగోలు వెళ్లారు. ఈ క్రమంలో 28వ తేదీన వారి ఇంటి చుట్టుపక్కల వారు సత్తార్ భార్యకు ఫోన్ చేసి తలుపులు తీసి ఉన్నట్లు తెలిపారు. దీంతో వారు వచ్చి చూడగా ఇంటి తలుపులు పగులగొట్టి ఉన్నాయి. బెడ్‌రూమ్‌లోకి వెళ్లి చూడగా బీరువా లాకరు పగులగొట్టి ఒక కాసు బంగారు చైన్, మరో అరకాసు బంగారు చైన్, కాసున్నర లాకెట్, చెవిదుద్దులు అరకాసు, ఉంగరాలు రెండున్నర కాసులు మొత్తం బంగారం ఆరు కాసులు, వెండి వస్తువులు నాలుగు జతల పట్టీలు మొత్తం 54 తులాల వెండి చోరీకి గురైనట్లు గుర్తించారు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఆర్.మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో క్లూస్‌టీమ్‌ను రప్పించి ఆధారాలను సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ కేబుల్ వైరు చోరీ

టి.నరసాపురం : విద్యుత్ కేబుల్ వైరు చోరీ చేసిన ఇద్దరు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ బి.సురేంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... గత నెల 25వ తేదీన మండలంలోని వల్లంపట్ల గ్రామ శివారులోని మరీదు సత్యనారాయణకు చెందిన వ్యవసాయ భూమిలో వ్యవసాయ బోరుకు సంబంధించిన మోటారు పంపు కేబుల్ వైరు చోరీకి గురైంది. మండలంలోని బొర్రంపాలెం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ చోరీకి పాల్పడ్డారని సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ బి.సురేంద్రకుమార్ తెలిపారు.

800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

టి.నరసాపురం : నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి 800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసినట్లు చింతలపూడి ఎక్సైజ్ సిఐ సుంకర సాయి స్వరూప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... చింతలపూడి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోని టి.నరసాపురం మండలంలోని వల్లంపట్ల గ్రామంలో నాటుసారా తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు చింతలపూడి ఎక్సైజ్ సిఐ సుంకర సాయి స్వరూప్ తమ సిబ్బందితో గురువారం దాడి చేశారు. ఈ దాడిలో 800 లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు సిఐ తెలిపారు.

పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

ఏలూరు స్పోర్ట్స్ : మద్యం మత్తులో పురుగుల మందు తాగి తీవ్ర అస్వస్థతకు గురైన వ్యక్తి ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోటేశ్వరదుర్గాపురానికి చెందిన మరిడి అనిల్‌కుమార్ (35)కు భార్య మహాలక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనిల్‌కుమార్ వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో గత నెల 29వ తేదీ సాయంత్రం పూటుగా మద్యం తాగి ఆ మత్తులో పురుగుల మందు తాగేశాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతడు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. రూరల్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీలకు పవన్‌కుమార్

ప్రజాశక్తి - భీమడోలు

జాతీయ స్థాయిలో నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయాల కరాటే పోటీలకు గ్రామీణ ప్రాంతమైన పోలసానిపల్లి నుంచి యువ క్రీడాకారుడు ఎంపిక కావటం అభినందనీయమని సర్పంచి షేక్ రహిమా బేగం హసేన తెలిపారు. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న పోలసానిపల్లికి చెందిన పెనుమాక పవన్‌కుమార్ అంతర్ విశ్వవిద్యాలయాల జాతీయ కరాటే పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారు. ఈ మేరకు తన కోచ్ కె.మోహనమురళీకుమార్‌తో కలిసి సర్పంచిని గురువారం వారి నివాస గృహంలో కలిశారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన పవన్‌కుమార్‌ను సర్పంచి అభినందించారు. ఆయన కృషి ఇతరులకు ఆదర్శప్రాయమన్నారు. ఈ సందర్భంగా కోచ్ మాట్లాడుతూ పెనుమాక పవన్‌కుమార్ నారాయణపురం కేంద్రంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్థాయిలో నిర్వహించిన అంతర కళాశాలల-50-బిలో కేటగిరి కరాటే పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. పోటీల్లో చూపిన ప్రతిభ ఆధారంగా జనవరి నెలలో భోపాల్‌లో నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయాల జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారని తెలిపారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఒకవైపు విజయవంతంగా విద్యాభ్యాసం కొనసాగిస్తూనే పోలసానిపల్లిలోని గీతాంజలి విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించే కరాటే కోచింగ్ క్యాంపులో కోచ్ కె.మోహనమురళీకుమార్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందారని తెలిపారు. ఆ తర్వాత ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్థాయిలో నిర్వహించిన అంతర కళాశాలల పోటీల్లో పాల్గొని ప్రదర్శించిన ప్రతిభ ఆధారంగా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం.గౌతమ్‌కుమార్ తమ విద్యాసంస్థల పర్యవేక్షణలో నిర్వహించే కరాటే శిక్షణా కేంద్రంలో శిక్షణ పొంది, అంతర విశ్వవిద్యాలయాల జాతీయస్థాయి పోటీలకు పవన్‌కుమార్ ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో సైతం తమ విద్యాసంస్థలకు చెందిన పలువురు జాతీయస్థాయిలో వెయిట్ లిఫ్టింగ్, చెస్ ఇతర పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. తమ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌సిసి విభాగం పలువురు క్యాడెట్లు విద్యాభ్యాసం కొనసాగించేందుకు, ఉద్యోగ సాధనకు అవసరమైన రాయితీల కల్పనకు సహకరించిందని తెలిపారు.


పవన్‌కుమార్‌ను అభినందిస్తున్న సర్పంచి షేక్ రహిమా బేగం

అసైన్డ్ భూ పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలో 800 ఎకరాల సంబంధించిన పట్టాలను రైతులకు అందిస్తున్నామని ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు, ఐటిడిఎ పిఒ సూర్యతేజ చెప్పారు. బుట్టాయగూడెం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం శాంతి, జెడ్‌పిటిసి సభ్యులు మొడియం రామతులసి, వైస్ ఎంపిపి గుగ్గులోతు మోహన్‌రావు, సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సోదేం సుధాకర్ పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల : మండలంలోని అసైన్డ్ భూముల రైతులకు సంపూర్ణ యాజమాన్య హక్కులు కల్పిస్తూ ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమం తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించారు. గోపాలపురం ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ జెడ్‌పిటిసి సభ్యులు శామ్యూల్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, పెద్దరెడ్డి నాగేశ్వరరావు, జ్యోతి శ్రీనివాస్, వాసు, సర్పంచి స్వర్ణలత, మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చింతలపూడి : పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ (సామాజిక న్యాయం) సలహాదారులు జుపూడి ప్రభాకర్‌తో కలిసి ఎంఎల్‌ఎ ఎలిజా పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ తరాతరాలుగా భూమిపై ఉండి సాగు చేసుకుంటున్నవారికి భూమిపై ప్రభుత్వం హక్కు కల్పిస్తుందన్నారు.

ముదినేపల్లి : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 39 మందికి శాశ్వత పట్టాలను డిఎన్ఆర్ తన చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపి రాచూరి రాధ పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - భీమడోలు

అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ విశ్వనాథ్ కోరారు. మండలంలోని లక్ష్మీపురం, గుండుగొలను గ్రామపంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఎల్ఇడి స్క్రీన్‌పై ప్రదర్శనలను నిర్వహించారు. అనంతరం డిపిఒ గ్రామస్తులతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేయించారు. గుండుగొలనులో గ్రామ ఉప సర్పంచి ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

కొయ్యలగూడెం : ఈ నెల మూడో తేదీ నుంచి 11వ తేదీ వరకు మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ శ్రీలక్ష్మి తెలిపారు.

బుట్టాయగూడెంలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

బుట్టాయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ ఆవరణలో స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ద్వారా సుమారు 30 ప్రముఖ కంపెనీలతో 1600 ఉద్యోగాలతో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు, (కెఆర్.పురం) ఐటిడిఎ పిఒ కె.సూర్యతేజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత ఎంఎల్‌ఎ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిరోద్యగ యువత ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్కిల్ హబ్ సెంటర్ ద్వారా స్కిల్‌ని పెంచుకుని భవిష్యత్తుకు మంచి బాట వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం శాంతి, జెడ్‌పిటిసి సభ్యులు మొడియం రామతులసి, వైస్ ఎంపిపి గుగ్గులోతు మోహన్‌రావు, సొసైటీ అధ్యక్షులు అరేటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సోదేం సుధార్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరమ్మతులకు ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

దొరమామిడి నుంచి బుట్టాయగూడెం మీదుగా జంగారెడ్డిగూడెం వెళ్లే ఆర్‌టిసి బస్సు గురువారం మరమ్మతులకు గురైంది. ఈ ఆర్‌టిసి బస్సు నిరంతరం మరమ్మతులకు గురవుతూనే ఉంటుంది. గురువారం కూడా బస్సు మరమ్మతుల కు గురవడంతో ప్రయాణికులను దించివేశారు. దీంతో ప్రయాణికులు వారి గమ్యస్థానాలకు చేరేందుకు ఇబ్బందులకు గురయ్యారు. బస్సులు మరమ్మతులకు గురై ఆగిపోవడం వల్ల విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లలేకపోతున్నారు. జంగారెడ్డిగూడెం-దొరమామిడి తిరుగుతున్న పాత బస్సును స్థానంలో కొత్త బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు బి.వినోద్ ఆర్‌టిసి అధికారులను కోరారు.

తోపుడు బండి అందజేత

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు పట్టణంలోని గాంధీ నగర్‌కు చెందిన ఆకుల వీరభద్రరావు, సుజాత దంపతులకు మాజీ ఎంఎల్‌ఎ చెన్నం రామకోటయ్య గురువారం నాలుగు చక్రాల రిక్షాను అందించారు. ఈ సందర్భంగా చిన్నం రామకోటయ్య మాట్లాడుతూ పేదరికంలో ఉన్న ఈ దంపతుల జీవనోపాధి కోసం నాలుగు చక్రాల రిక్షాను వారి కోరిక మేరకు వితరణగా అందించినట్లు చెప్పారు. పేదలకు అండగా ఉంటానని చెప్పారు.

పలుచోట్ల 'వై ఎపి నీడ్స్ జగన్'

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని ఇటుకలకోట గ్రామ పంచాయతీ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం మండల కన్వీనర్ బుగ్గ మురళీకృష్ణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎంపిపిల సంఘాల అధ్యక్షులు, పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం పల్లెకుపోదాం కార్యక్రమంలో గడపగడపకూ తిరుగుతూ జగనన్న చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించారు.

ముదినేపల్లి : మండలంలోని పేరూరు గ్రామ సచివాలయం పరిధిలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులతో కలిసి సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డును ఎంపిపి ఆవిష్కరించి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఏసుబాబు, విష్ణువర్ధన్, మాజీ సర్పంచి సోమా రామలక్ష్మి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ అల్లాభక్షు, సర్పంచి మాధవిరాణి పాల్గొన్నారు.

నేడు సాఫ్ట్‌వేర్ ట్రాకింగ్‌పై శిక్షణ

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో డిసెంబర్ ఒకటో తేదీన ఉదయం 11 గంటలకు మొబైల్ యాప్ సాఫ్ట్‌వేర్ ట్రాకింగ్ సర్వే ప్రోగ్రా ంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు గురువారం తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి గ్రామ పంచాయతీల సెక్రటరీలు, వార్డు సెక్రటరీలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా హాజరు కావాలని చెప్పారు.

అధిక పాల ఉత్పత్తిని సాధించాలి

నూజివీడు రూరల్ : పాల ఉత్పత్తిదారులు అధిక పాల ఉత్పత్తి సాధిం చాలని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు కోరారు. మండలం లోని దేవరగుంట పాల కేంద్రాన్ని ఆంజనేయులు గురువారం సందర్శిం చారు. సంఘ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు పాడి రైతులతో సమావేశమై మెలకు వలు వివరించారు. పాడి రైతులు రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మర్రిగూడెంలో 'జనం కోసం జనసేన'

ప్రజాశక్తి - టి.నరసాపురం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపు తథ్యమని జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని మర్రిగూడెం గ్రామపంచాయతీలో గురువారం నిర్వహించిన జనం కోసం జనసేన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు, నాయకులు పూనెం ఆదిత్య ఆధ్వర్యంలో టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

సీడ్ కంపెనీలు రైతులను ఆదుకోవాలి

నూజివీడు రూరల్ : పంట నష్టపోయిన రైతులకు సీడ్ కంపెనీలు ఆర్థిక సాయం అందించాలని నూజివీడు వ్యవసాయ శాఖ ఎడిఎ విద్యాసాగర్ కోరారు. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీడ్ కంపెనీల ఆర్గనైజర్లు, రైతు సంఘాల నాయకులు, రైతులతో గురువారం సమావేశం నిర్వహించారు. నూజివీ డు వ్యవసాయ శాఖ ఎడిఎ విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో విత్తన కంపెనీలతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. రైతులకు సామాజిక దృక్పథంలో సీడ్ కంపెనీలు సహాయ సహకారా లు అందించాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎంతో కొంత ఆర్థిక భరోసా అందించాలన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

జీలుగుమిల్లి : మండలంలోని దర్భగూడెం సచివాలయ సమీపంలో జాతీయ రహదారిపై ఇటీవల చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన విస్సంపల్లి వీరయ్య మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని రైతు సంఘం నాయకులు గురువారం పరామర్శించి తమ వంతు ఆర్థిక సాయం అందించారు. ఇంటి యజమాని మృతితో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉండటాన్ని గమనించిన రైతు సంఘం అధ్యక్షులు జానికి రామిరెడ్డి, అలవల రామిరెడ్డి, సురేష్ రెడ్డి గురువారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. రూ.60 వేలు, నిత్యావసర వస్తువులు మృతుని భార్య వరలక్ష్మికి అందించారు.

IN THE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE, AT BHIMAVARAM
OS.No.354/2020

Between:
Chinnimilli Satyanarayana ...Plaintiff
And
(1) Chinnimilli Ademma and Others ...Defendants

పై నంబరు గల దావాలోని వాది గారు షెడ్యూల్ ఆస్తికి సంబంధించిన స్థిరాస్థి విక్రయ దస్తావేజును రద్దుపరచి వాది గారిని షెడ్యూల్ ఆస్తికి వారసుడిగా ప్రకటించమని శ్రీకోర్టు వారి ఎదుట ప్రతివాదులపై దావా దాఖలు పరచినారు. సదరు ఈ దావానందు ప్రతివాది నెం.1 అయిన చిన్నిమిల్లి ఆదెమ్మ భర్త:(లేటు) కాంతారావు, నివాసం:26-5-24, కుమ్మర్లవారి వీధి, భీమవరం మండలం, భీమవరం వారు శ్రీ కోర్టు వారి నోటీసులు అందుకొనక జాప్యం చేయుచున్నారు. సదరు ప్రతివాది నెం.1 గారు అయిన శ్రీమతి చిన్నిమిల్లి ఆదెమ్మ గారి హాజరు నిమిత్తం తేది:28-12-2023 న శ్రీకోర్టు వారు వాయిదా వేసినారు. కావున ప్రతివాది నెం.1 వారల 28-12-2023 తేది ఉదయం 10-30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కాని ఎడల శ్రీకోర్టువారు ప్రతివాది నెం.1 పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వులతో ప్రకటించటమైనది)

వాయిదా:28-12-2023

ఇట్లు
శ్రీ ఆర్.వి.రామకృష్ణ,
జె.దిలీప్ కుమార్,
న్యాయవాదులు,
కస్పావారి వీధి, గవర్నరుపేట,
విజయవాడ-10, సెల్.నెం.9160979899

దస్తావేజు పోయినది

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, ఆగిరిపల్లి వాస్తవ్యులు వక్కలగడ్డ నాగ వెంకట రవికుమార్ గారి భార్య వక్కలగడ్డ వెంకట లక్ష్మీకుమారి పేరన ఆగిరిపల్లి మండలం, కలటూరు గ్రామంలోని ఆర్.యస్. నెం. 87/4లో య. 0.68 సెంట్లు భూమికి సంబంధించిన ఒరిజినల్ క్రయ దస్తావేజు (నెం. 1066/2012) పోయినది. ఆచూకీ తెలిసినవారు ఈక్రింది అడ్రస్‌కు తెలియపర్చగలరు.

వక్కలగడ్డ వెంకట లక్ష్మీకుమారి
(భర్త) నాగ వెంకట రవికుమార్
ఆగిరిపల్లి గ్రామం
ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా
సెల్: 70591 06106

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది

నేను, సానబోయిన సత్య, భర్త: సానబోయిన శ్రీను, బలుసువారి వీధి, మండపాక, తణుకు రూరల్ మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర. అను నా పేరున ఉన్న పాస్‌పోర్టు నెం. **N6109237** రు గలది ఒరిజినల్ జిరాక్స్ తీయించుటకు షాపునకు వెళుతుండగా పోయినది. దొరికినవారు పై అడ్రస్‌లోని **సెల్ 9381282518** కు తెలియజేయగలరు.

సానబోయిన సత్య
భర్త: సానబోయిన శ్రీను
బలుసువారి వీధి, మండపాక
తణుకు రూరల్ మండలం,
పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర.

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి, కైకలూరు వారి కోర్టులో
HMOP No. 75/2023

Between :
Addanki Krishnam Raju ... Petitioner
And
Addanki Swathi .... Respondents

అద్దంకి స్వాతి, w/o కృష్ణంరాజు, D/o తమ్ము సూర్యనారాయణ, C/o తిరుమలశెట్టి రాములు, R/o పెదలంక పల్లెపాలెం గ్రామం, కలిదిండి మండలం.

పై నెంబరు HMOPలో మీ హాజరు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ఇవ్వడమైనది. కావున పై నెంబరు HMOPలో మీరు వాయిదారోజున ది. 15-12-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమందు సదరు పై నెంబరు కేసులో తీర్మానం కాబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేదీ : 15-12-2023

కైకలూరు
ది.29-11-2023

ఇట్లు
ఎన్.ప్రభాకరరావు, బి.కాం., బి.ఎల్.,
కె.రజని, బి.ఎ., బి.ఎల్.,
న్యాయవాదులు,
8/276-1, శ్రీరామపురం,
గుడివాడ. ఫోన్ :94418 19999

మహారాజశ్రీ జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 94/2022

1. శ్రీమతి యండపల్లి అరుణ -వాది
Vs
1. శ్రీ కుక్కల తిరుమల వెంకట శ్రీనివాస్ -ప్రతివాది

వాది పై నంబరు దావా బాకీ రాబట్టుకొనుటకు ప్రతివాదిపై దాఖలు చేయటమైనది. ప్రతివాదికి పై నెంబరు దావాలో ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా నోటీసులు పంపుతున్నప్పటికి అందలి విషయములు తెలుసుకుని ఏదో కారణం చెప్పి కావాలని నోటీసులు తీసుకొనకుండా బుద్ధిపూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు ప్రతివాదిపై అమలు జరగవలసిన నోటీసులు పేపర్ ప్రకటనల ద్వారా తెలియచేయుటకు వాదికి అనుమతి జారీ చేసినారు. కనుక ప్రతివాది పై నంబరు O.S. No. 94/2022 దావాలో వ్యక్తిగతంగా గాని, న్యాయవాది ద్వారా గాని **ది. 04-01-2024వ సంవత్సరం తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు ఏమైనా వున్న ఎడల తెలియచేయవలెనని, లేని ఎడల ప్రతివాది పై పరోక్షముగా తదుపరి చర్యలు శ్రీ కోర్టు వారు జరిపించవలసి ఉండునని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయటమైనది.

By Order dt: 28-11-2023

నిమ్మగడ్డ పుల్లారావు, న్యాయవాది
కొవ్వూరు, సెల్: 7997945148

మహారాజశ్రీ 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S. 215/22

మధ్య:
Bank of Baroda, rep. by its Manager -వాది
మరియు
1. పజ్జూరి పద్మ, W/o. వెంకటేష్, డో.నెం. 22-5-7, బంగారు చెరువు గట్టు, పాలకొల్లు.
2. పజ్జూరి వెంకటేష్, S/o. రామారావు, డో.నెం. 22-5-7, బంగారు చెరువు గట్టు, పాలకొల్లు.
-ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు గ్రంథములో ప్రతివాదులు అయిన మీ ఇద్దరికి శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికిన్ని అమలు జరగనందున శ్రీ కోర్టు వారు Substituted Service of Summons by Paper Publication Order వేసియున్నారు. సదరు గ్రంథము **ది. 18-12-2023వ తేదీకి వాయిదా అయివున్నది.** కావున మీరిద్దరు సదరు తేదీన **ఉదయం 10.30 గం॥ ని॥లకు** స్వయముగా గాని, లేక మీ యొక్క ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో సదరు గ్రంథము మీ యొక్క పరోక్షములో తీర్మానింపబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

ఓ.ఎన్.కృష్ణ, అడ్వకేట్
తణుకు — మందరపువారి వీధి, తణుకు
27-11-2023 — సెల్: 9848199440

మున్సిపల్ ట్రాక్టర్లు ప్రారంభం

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు మున్సిపాలిటీ చెత్త సేకరణకు రూ.27 లక్షలతో కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్లను ఎంఎల్‌ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు

మహారాజశ్రీ 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S. 326/21

మధ్య:
విజయా బ్యాంక్ Now Bank of Baroda,
rep. by its Manager, Tanuku -వాది
మరియు
1. రేలంగి పద్మావతి, W/o. నరసింహమూర్తి, డో.నెం. 24-15-19, శంభునిపేట, పాలకొల్లు.
2. రేలంగి నరసింహమూర్తి, S/o. వెంకటరావు, డో.నెం. 24-15-19, శంభునిపేట, పాలకొల్లు.
-ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు గ్రంథములో ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు శ్రీ కోర్టు వారు పంపించుచున్నప్పటికిని అమలు జరగనందున శ్రీ కోర్టు వారు Substituted Service of Summons by Paper Publication ఉత్తర్వులు వేసియున్నారు. సదరు గ్రంథము **ది. 19-12-2023వ తేదీకి వాయిదా అయివున్నది.** కావున మీరు ఇద్దరు సదరు తేదీకి శ్రీ కోర్టు వారి ఎదుట **ఉదయం 10.30 గం॥ ని॥లకు** మీరు స్వయముగా గాని, లేక మీ యొక్క ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో సదరు గ్రంథము మీ యొక్క పరోక్షములో తీర్మానింపబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

ఓ.ఎన్.కృష్ణ, అడ్వకేట్
తణుకు — మందరపువారి వీధి, తణుకు
27-11-2023 — సెల్: 9848199440

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S. 316/2021

Between:
విజయా బ్యాంక్ Now Bank of Baroda,
rep. by its Manager, Tanuku -వాది
మరియు
1. కొండేటి సత్యనారాయణ, S/o. సుబ్బారావు, డో.నెం. 22-5-8, బంగారు చెరువు గట్టు, పాలకొల్లు.
2. రేలంగి నరసింహమూర్తి, S/o. వెంకటరావు, డో.నెం. 24-15-19, శంభునిపేట, పాలకొల్లు.
-ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు గ్రంథములో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికిన్నీ అమలు జరగనందున శ్రీ కోర్టు వారు Substituted Service of Summons by Paper Publication Order వేసియున్నారు. పై నెంబరు గ్రంథము **ది. 06-12-2023వ తేదీకి వాయిదా అయివున్నది.** కావున మీరు ఇరువురు ఈ ప్రకటన తేదీ నుండి **30 రోజులలో** మీరు స్వయముగా గాని, మీ యొక్క ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో సదరు గ్రంథము మీ యొక్క పరోక్షములో తీర్మానింపబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

ఓ.ఎన్.కృష్ణ, అడ్వకేట్
తణుకు — మందరపువారి వీధి, తణుకు
27-11-2023 — సెల్: 9848199440

మహారాజశ్రీ 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S. 519/2020

Between:
విజయా బ్యాంక్ Now Bank of Baroda,
rep. by its Manager, Tanuku -వాది
మరియు
1. తొంటా జ్యోతిలక్ష్మి, W/o. శ్రీనివాసరావు, డో.నెం. 25-11-14/1, శంభునిపేట, పాలకొల్లు.
2. వేముల శ్రీదేవి, W/o. అశ్వనీకుమార్, డో.నెం. 22-5-8, సాయినగర్ కాలనీ, పాలకొల్లు.
-ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు గ్రంథములో మీ ఇద్దరికి ఎన్నిసార్లు సమన్లు శ్రీ కోర్టు వారు పంపించినప్పటికిన్ని అమలు జరగనందున శ్రీ కోర్టు వారు Substituted Service of Summons by Paper Publication Order వేసియున్నారు. పై నెంబరు గ్రంథము **ది. 11-12-2023వ తేదీకి వాయిదా అయివున్నది.** కావున మీరు మీరిరువురు సదరు తేదీనాడు శ్రీ కోర్టు వారి ఎదుట **ఉదయం 10.30 గం॥ ని॥లకు** మీరు స్వయముగా గాని, లేక మీ యొక్క ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో సదరు గ్రంథము మీ యొక్క పరోక్షములో తీర్మానింపబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

ఓ.ఎన్.కృష్ణ, అడ్వకేట్
తణుకు — మందరపువారి వీధి, తణుకు
27-11-2023 — సెల్: 9848199440

<u>వేలం ప్రకటన</u>
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, నూజివీడులో
ఇ.పి. 13/2017 ఇన్
ఓ.యస్. నెం. 925/2015

బిట్వీన్:
పుట్టా సురేంద్రబాబు -డి. హెచ్. ఆర్.
మరియు
రుద్రరాజు సీతారామాంజనేయరాజు -జె. డి. ఆర్.

కృష్ణా జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, నూజివీడు మండలం, రావిచర్ల గ్రామపంచాయతి, రావిచర్ల గ్రామ ఆర్.యస్. నెం. 294/1 దాఖలా య. 1-62 సెంట్లులలో అనిర్దిష్టపు సగ భాగమును పై తెలిపిన జే.డి.ఆర్. యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వుండి ఈ డిక్రీ బాకీ క్రింద జప్తు ఛార్జి కాబడి, వేలం కావలసియున్న ఆస్తికి హద్దులు.

తూర్పు: గారపాటి నాగేశ్వరరావు గారి ఆస్తి.
దక్షిణం: మరీదు రామశాస్త్రులు గారి ఆస్తి.
పడమర: బెజవాడ శ్రీనివాసరావు గారి ఆస్తి.
ఉత్తరం: రోడ్డు.

డి. హెచ్. ఆర్. విలువ: రూ. 8,00,000/-
అమీనా విలువ: రూ. 15,00,000/-

పైన తెలిపిన ఆస్తిని శ్రీ కోర్టు వారు **ది. 29-12-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** బహిరంగ వేలం వేయుదురు. కావున కావాల్సిన వారు పాడుకొనవచ్చును. తదుపరి వాయిదా ది. 05-01-2024

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

యమ్.రమేష్
డి. హెచ్. ఆర్. తరపు న్యాయవాదులు
నూజివీడు, సెల్: 9440257636